# దాల్మియా ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణా కేంద్రం

## • ఏటా 360 మంది యువతకు జీవనోపాధి




**ఏపీఎస్ఎస్‌డీసీ అధికారులతో ఎంవోయూ చేసుకుంటున్న దాల్మియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరవింద్ బోధనేకర్, అధికారులు**

షైలవరం, నవంబరు 23: దాల్మియా భారత్ లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగమైన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ స్కిల్‌ను ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్‌స్టేట్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ఎంఓయూ కుదుర్చుకుందని దాల్మియా పీఆర్ఓ కృష్ణారెడ్డి బుధవారం తెలిపారు. ఈ మేరకు ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ, దాల్మియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అరవింద్ బోధనేకర్ విజయవాడలోని ఏపీఎస్ఎస్‌డీసీ కార్యాలయంలో సంతకాలు చేసి ఒప్పందం కుదుర్చుకున్నారు. పీఆర్ఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రభుత్వ కళాశాలలోని శిక్షణా కేంద్రంలో 360 మంది ట్రైనీల ప్రారంభ వార్షిక శిక్షణ సామర్థ్యంతో నిర్మాణ సంబంధిత నైపుణ్యాలపై ఐటీఈఎస్ మరియు హెల్త్‌కేర్ సెక్టార్‌లో యువతకు శిక్షణనిస్తుందన్నారు. దాల్మియా ఈడీ అరవింద్‌బోధనేకర్ మాట్లాడుతూ మన దేశంలో యువతను శక్తివంతం చేసే లబ్ధిదారుల-కేంద్రీకృత అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించేందుకు కార్పోరేట్ ఇండియాను ప్రేరేపించాలని ఆశిస్తున్నామన్నారు. కార్యక్రమంలో దాల్మియా యూనిట్ హెడ్ ముఖేష్ కుమార్ సిన్హా, దాల్మియా అధికారులు అశ్విన్‌కుమార్, సంజయ్‌కుమార్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.